**సిరివెన్నెల గారి పై చిరు కవిత**

సాహితీ లోకాన "సిరి" చందనమై సౌరభించిన సగంధుడు
వేల హృదయాల్లో "వెన్నెల"వెలుగై వసించి ఉన్న వరేణ్యుడు
"సిరివెన్నెల"గా కురిసి, మదిమాపులలో మెరిసి
మనసులు గెలిచిన మేధావి
పాటల తోటన విరితావి !
"జగమంతా తన కుటుంబమన్న" తాత్వికుడు
"ఆకాశంలో ఆశల హరివిల్లులు" చూసిన స్వాప్నికుడు
"సిగ్గులేని జనాన్ని నిగ్గదీసి నిజమడిగిన" ధీమంతుడు
"బోసినోటి తాత కీర్తి భగవద్గీత" గా వినిపించిన బోధకుడు
"పూలబాలల కేల మూణ్ణాళ్ళ ఆయువని" ఆక్రోశించిన ప్రకృతి ప్రేమికుడు
"చంద్రుళ్ళో ఉండే కుందేటిని" నేలకి దింపిన నిజమైన భావుకుడు
"అడగాలనుంది ఒక డౌటుని" అని పసిపాపలా మారాం చేసినా
"సముద్రాన్ని కన్నె పిల్ల కన్నుల్లో కన్నీటి అలలు"గా మార్చినా
"నేననీ నీవనీ వేరుగా లేమని" యువ హృదయాల్ని ఊయలలూపినా
"చెప్పుకోనీవు తప్పుకోనీవు" అని ప్రేమని సున్నితంగా మందలించినా
"జాలిగా జాబిలమ్మ" కి జోలపాడి నిద్రపుచ్చినా
"విరించిలా విపంచిలా" అక్షరాలతో వేణువులూదినా
తనకి ఎవరు రాగలరు సాటి
వింతగా మానసవీణ ను మీటి!
రవళించే రాగాలకు కమనీయపు రూపమిచ్చి
సంగీతపు సంద్రానికి ఉప్పెనలా పొంగునిచ్చి
చిన్ని పూరేకు లాంటి పాటకు చిరు చినుకులా ప్రాణమిచ్చి
అలసిపోని అల మాదిరి
కరిగిపోని కల మాదిరి
ఆగిపోదు ఆ కలం
మూగ బోదు ఆ గళం!!!!!!!!!!







సాహితీ లోకాన "సిరి" చందనమై సౌరభించిన సగంధుడు
వేల హృదయాల్లో "వెన్నెల"వెలుగై వసించి ఉన్న వరేణ్యుడు
"సిరివెన్నెల"గా కురిసి,మదిమాపులలో మెరిసి
మనసులు గెలిచిన మేధావి
పాటల తోటన విరితావి





జగమంతా తన కుటుంబమన్న తాత్వికుడు
ఆకాశంలో ఆశల హరివిల్లులు చూసిన స్వాప్నికుడు
సిగ్గులేని జనాన్ని నిగ్గదీసి నిజమడిగిన ధీమంతుడు
బోసినోటి తాత కీర్తి భగవద్గీత గా వినిపించిన బోధకుడు




పూలబాలల కేల మూణ్ణాళ్ళ ఆయువని   ఆక్రోశించిన ప్రకృతి ప్రేమికుడు
చంద్రుళ్ళో ఉండే కుందేటిని నేలకి దింపిన నిజమైన భావుకుడు



see next picture





అడగాలనుంది ఒక డౌటుని అని పసిపాపలా మారాం చేసినా
సముద్రాన్ని కన్నె పిల్ల కన్నుల్లో కన్నీటి అలలుగా మార్చినా



నేనని నీవని వేరుగా లేమని యువ హృదయాల్ని ఊయలలూపినా
చెప్పుకోనీవు తప్పుకోనీవు అని ప్రేమని సున్నితంగా మందలించినా



జాలిగా జాబిలమ్మ కి  జోలపాడి నిద్రపుచ్చినా
విరించిలా విపంచిలా అక్షరాలతో వేణువులూదినా



తనకి ఎవరు రాగలరు సాటి
వింతగా మానసవీణ ను మీటి!



see next picture



రవళించే రాగాలకు కమనీయపు రూపమిచ్చి
సంగీతపు సంద్రానికి ఉప్పెనలా పొంగునిచ్చి
చిన్ని పూరేకు లాంటి పాటకు చిరు చినుకులా ప్రాణమిచ్చి



అలసిపోని అల మాదిరి
కరిగిపోని కల మాదిరి
ఆగిపోదు ఆ కలం
మూగబోదు ఆ గళం !!!

